క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల పర్యటన

గంగవరం: రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్ (బాబు) మండలంలో గురువారం పర్యటించనున్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి సీహెచ్.రఘునాథ్ తెలిపారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ



దుస్తులు అందజేస్తున్న సర్పంచ్ అభిరామ్

కూనవరం: మండలంలోని చినార్కూరు పంచాయతీ పరిధిలోని వెంకన్నగూడెం, శ్రీరామపురం, పంద్రాజుపల్లి ప్రాంతాల్లోని పాఠశాలల్లో విద్యార్థులకు హోప్ చారిటబుల్ సొసైటీ సమకూర్చిన దుస్తులను సర్పంచ్ సున్నం అభిరామ్ బుధవారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ హోప్ చారిటబుల్ సంస్థ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంస్థ ఇన్‌చార్జి యాచెన్, మణికుమార్, పాస్టర్ బి.సుభాకర్, వలంటీర్ తరుణ్, రవి, బాబ్జి పాల్గొన్నారు.

అడవులను పరిరక్షించుకోవాలి



అవగాహన కల్పిస్తున్న ఫారెస్టు రేంజర్ వెంకయ్య చౌదరి

ముంచంగిపుట్టు: వనుగుమ్మ పంచాయతీ కేంద్రంతో పాటు పనస గ్రామంలో బుధవారం ఫారెస్టు అధికారుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఫారెస్టు రేంజర్ అధికారి వెంకయ్యచౌదరి మాట్లాడుతూ అడవీ, కొండ ప్రాంతాల్లో పోడు వ్యవసాయం పేరుతో నిప్పు పెట్టడం వల్ల అడవులకు హాని కలుగుతుందన్నారు.అడవులను పరిరక్షించుకోవాలన్నారు. వైస్‌ఎంపీపీ భాగ్యవతి, సర్పంచ్ మిల్కి, అధికారులు నారాయణపడాల్, కార్తీక్, శ్రీను, రామరావు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఉపాధి పనులు



సూచనలిస్తున్న ఏపీడీ భాగ్యారావు

రాజవొమ్మంగి: రాజవొమ్మంగి, అడ్డతీగల, గంగవరం మండలాల్లో ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి మరో 50వేల పనిదినాలు కల్పించాలన్నది లక్ష్యం అని ఉపాధిహామీ అడ్డతీగల క్లస్టర్ ఏపీడీ కె.భాగ్యారావు అన్నారు. ఆయన బుధవారం స్థానిక ఉపాధి కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే 6లక్షల పని దినాలు కల్పించామన్నారు. ఉపాధి పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అధికారి సురేష్ కుమార్, జేఈ శ్రీనివాసరావు, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు పోటీలు

అరకులోయ టౌన్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హుమెన్ ఎంపవర్‌మెంట్, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రంగోలి, మెహందీ పోటీలను బుధవారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ భరత్‌కుమార్‌నాయక్ మాట్లాడుతు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆటల పోటీలు నిర్వహించి శుక్రవారం విజేతలకు బహుమతులు అందజేయనున్నట్టు చెప్పారు. వైస్ ప్రిన్సిపాల్ పుష్పరాజు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

అడ్డతీగల: కిమ్మూరులో ఎల్లవరం పీహెచ్‌సీ వైద్యాధికారి దేవీ ప్రియాంక ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఇంటి వద్దకే వైద్య సేవలందుతున్నాయని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరంలో 212 మందికి వైద్య పరీక్షలు చేసి, ఆరోగ్య సూచనలిచ్చినట్లు చెప్పారు.

జి.మాడుగుల: సొలభంలో బుధవారం జరగనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ ఐసరం హనుమంతరావు ప్రారంభించారు. శిబిరానికి పలు ప్రాంతాల నుంచి రోగులు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు ఎస్.రవికిరణ్, బాబ్జి, సుజాత, సోందొర, అప్పారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలన్నారు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సొంతిల్లు జగనన్నతోనే సాధ్యం



దారకొండలో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందజేస్తున్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



మారేడుమిల్లిలో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ప్రజాప్రతినిధులు

- పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

సీలేరు: ప్రతి పేదవాడికి సొంతిల్లు ఉండాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందరికీ పట్టాలు అందజేయడంతో ఇళ్లు నిర్మించి అందజేస్తున్నారని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని దారకొండ పంచాయతీలో ఆమె బుధవారం పర్యటించారు. ముందుగా దారాలమ్మ ఆలయంలో పూజలు చేశారు. గ్రామంలోని నూతన సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం 446 మందికి ప్రభుత్వం మంజూరు చేసిన పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం సుపరిపాలన అందిస్తున్నారన్నారు. ఏ రాష్ట్రం చేయని విధంగా మేనిఫేస్టోలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నదే అని అన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ఎన్నో పథకాలను ప్రజలకు అందించారన్నారు. దారకొండ పంచాయతీలో నవరత్నాల పేరిట ఈ ఐదేళ్లలో 27 కోట్ల రూపాయలు అందాయని ఇది గర్వంగా ఉందని అన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామన్నారు.

ప్రతిపక్షాలకు సిగ్గు వచ్చేలా అభివృద్ధి

అయిదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో గిరిజన గ్రామాల అభివృద్ధికి పెద్ద పీట వేశారని విద్య వైద్యం, రహదారులు, సెల్ టవర్ల నిర్మాణం, తాగునీటి పథకాలు, విలేజ్ క్లినిక్ సెంటర్లు, ఆర్బీకేలు ఇలా ఎన్నో పథకాలను ఇంటి వద్దకే చేరవేసే ఘనత ముఖ్యమంత్రి జగనన్నదేనన్నారు. రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు సిగ్గు పడాలన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు చేస్తున్న కుట్ర రాజకీయాలను ప్రజలు గమనించాలని, రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సర్పంచ్ రాజు, ఎంపీటీసీ సభ్యుడు రామన్న, ఎంపీపీ బోయిన కుమారి, జెడ్పీటీసీ సభ్యుడు శివరత్నం, మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్, బీసీ సెల్ అధ్యక్షుడు బుజ్జి, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ముంచంగిపుట్టులో ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ సీతమ్మ, ఎంపీడీవో కిరణ్‌కుమార్

రంపచోడవరం: పేదల సొంతింటి కల సాకారమే చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేశారని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి చెప్పారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో బుధవారం జరిగిన ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు ఏనాడు పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం గాని గృహాలు నిర్మాణ పనులు చేపట్టిన దాఖలాలు లేవన్నారు. కుట్ర రాజకీయాలతో ప్రజలను మోసం చేసేందుకు చూస్తున్న చంద్రబాబుకు రానున్న ఎన్నికల్లో ప్రజలంతా గుణపాఠం చెప్పాలన్నారు. పేదల జీవితాలు మరింత అభ్యున్నతి చెందేందుకు రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా భారీ మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందజేశారు. లబ్ధిదారులకు ఇళ్లు నిర్మించి, జగనన్న కాలనీలో అన్ని వసతులు కల్పిస్తారని తెలిపారు. ఎంపీపీ బందం శ్రీదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు పండా వెంకటలక్ష్మి, సర్పంచ్ మంగా బొజ్జయ్య, వైస్ ఎంపీపీ పండా కుమారి, కో–ఆప్షన్ మెంబరు షేక్‌వలీ, సర్పంచ్ కుంజం వెంకటలక్ష్మి, సచివాలయ కన్వీనర్ పండా రామకృష్ణదొర, సొసైటీ అధ్యక్షుడు జల్లేపల్లి రామన్నదొర, బొబ్బా శేఖర్, కొండ్రాజు, కుంజం రామకృష్ణ, శారపు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి: రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సొంత ఇల్లు నిర్మించాలనే సంకల్పంతో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం ఇళ్ల పట్టాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండలంలో 86 మందికి ఇళ్ల పట్టాలను ఎమ్మెల్యే ధనలక్ష్మి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ ఏజెన్సీలో ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యలు, జగనన్న ప్రభుత్వం వచ్చాక పరిష్కారించబడ్డాయన్నారు. గతంలో పథకాలు కోసం టీడీపీ జన్మభూమి కమిటీల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, మన జగనన్న ప్రభుత్వంలో వలంటీర్లు ద్వారా పథకాలు నేరుగా ఇంటికి వచ్చి చేరుతున్నాయన్నారు. మరింత అభివృద్ధి, మరిన్ని సంక్షేమ పథకాలు పేదలకు పొందేందుకు జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. ఎంపీడీవో వివేక్, ఎమ్మార్వో వెంకటరమణరావు, జెడ్పీటీసీ సభ్యుడు గొర్లె బాలాజీ బాబు, పార్టీ మండల కన్వీనర్ సత్తి సత్యనారాయణ రెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు గురుకు ధర్మరాజు, జేసీఎస్ మండల కన్వీనర్ గొర్లె అనిల్ ప్రసాద్ (బాబీ), కార్యదర్శి బొడ్డేటి గంగరాజు, ఉప సర్పంచ్ బి.వీరబాబు, వార్డు మెంబర్ దేవి, నాయకులు లింగా రెడ్డి, నారాయణరావు, పండు, అనిదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో బుధవారం 744 మందికి ఇళ్ల పట్టాలను ఎంపీపీ అరిసెల సీతమ్మ, సర్పంచులు, ఎంపీటీసీల చేతుల మీదగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ సీతమ్మ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేరుతుందన్నారు. ఎంపీడీవో కిరణ్‌కుమార్, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయం తథ్యం



పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న అరకు ఎమ్మెల్యే పాల్గుణ, నియోజకవర్గ పార్టీ పరిశీలకురాలు హైమావతి, అరకు నియోజకవర్గ సమన్వయకర్త మత్స్యలింగం

అనంతగిరి: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం తథ్యమని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, అరకు నియోజకవర్గ పార్టీ పరిశీలకురాలు శోభ హైమావతి అన్నారు. మండల కేంద్రంలోని బుధవారం వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయాన్ని సమన్వయకర్త రేగం మత్స్యలింగం చేతుల మీదుగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, అరకు నియోజకవర్గ పార్టీ పరిశీలికులు శోభ హైమావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుపరిపాలన అందిస్తున్న జగనన్న ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఉందని, పొత్తుల పార్టీలు చిత్తుగా ఓడిపోవడం ఖాయమన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పార్టీ భారీ మెజార్టీ విజయానికి పార్టీ శ్రేణులంతా సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎంపీపీ శెట్టినీలవేణి, వైస్ ఎంపీపీ దూరు జయవర్ధిని, మండల పార్టీ అధ్యక్షుడు రేగబోయిన స్వామి, ప్రధాన కార్యదర్శులు శెట్టి లక్ష్మణరావు, బి.గంగులు, డానియేలు, ఉపాధ్యక్షుడు మధుసూదన్, సూర్యానారాయణ, కన్వీనర్ నవీన్, ఎంపీటీసీలు మితుల, అశోక్, సర్పంచులు అప్పారావు, గణేష్, సన్యాసిరావు, సింహాద్రి, అన్నపూర్ణ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నేతల బైక్ ర్యాలీ



అరకులోయలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

అరకులోయటౌన్: రాష్ట్రంలో ఈనెల 7న అనకాపల్లిలో, 10న గుంటూరులో నిర్వహించనున్న వైఎస్సార్‌సీపీ సిద్ధం సభలకు మద్దతుగా భారీ బైక్ ర్యాలీను అరకులోయలో నాయకులు కోడా సింహాద్రి, వంతల రామన్న, కొరతం ఈశ్వర్ తదితరులు ఆధ్వర్యంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ సిద్ధం సభలు విజయవంతానికి మద్దతుగా ర్యాలీ నిర్వహించామన్నారు. రానున్న ఎన్నికల్లో జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసేందుకు తామంతా క్షేత్ర స్థాయిలో కష్టపడి పనిచేస్తున్నమన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి



ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ మురళీ

దేవీపట్నం: ఇందుకూరుపేటలో ఎంపీపీ కుంజం మురళీ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం జరిగింది. వేసవిలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని పలువురు ప్రజాప్రతినిధులు కోరారు. ఎంపీపీ మురళీ మాట్లాడుతూ తాగునీటి సమస్య లేకుండా చూస్తామన్నారు. 15 మంది గిరిజనులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఎంపీడీవో రాజు, తహసీల్దార్ చలపతిరావు, వైస్ ఎంపీపీ గారపాటి మురళి, సచివాలయ కన్వీనర్ కందుల బాబ్జి పాల్గొన్నారు.

ఘనంగా ఫేర్‌వెల్ డే



పది విద్యార్థులతో హెచ్‌ఎం ముత్యాలరావు, టీచర్లు



కార్యక్రమంలో పాల్గొన్న సీఐ అశోక్‌కుమార్, ఎస్ఐ రామకృష్ణ, హెచ్‌ఎం నాగభూషణం

దేవీపట్నం/సీలేరు: దేవీపట్నం మండలం ఇందుకూరుపేట, సీలేరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు ఫేర్‌వెల్ డే వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హెచ్‌ఎంలు వి.ముత్యాలరావు, కె.నాగభూషణం, ఎస్ రామకృష్ణ తదితరులు మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో శ్రమిస్తే విజయం సొంతమవుతుందన్నారు.విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

దేశానికి ఆదర్శం జగనన్న పాలన

గూడెంకొత్తవీధి/ చింతపల్లిరూరల్: ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డినే గెలిపించుకునే లక్ష్యంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు అంతా కృషి చేయాలని పాడేరు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త మత్స్యరాస విశ్వేశ్వరరాజు అన్నారు. మేం సిద్ధం మా బూత్ సిద్ధం కార్యక్రమంలో భాగంగా ఆయన బుధవారం చింతపల్లి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా గిరిజనులతో మాట్లాడారు. పంచాయతీ పరిధిలో సచివాలయ కన్వీనర్లు, బూత్‌కమిటీ సభ్యులు, గృహసారథులు, స్థానిక నాయకులు అంతా పార్టీ విజయానికి సమన్వయంగా పనిచేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలన్నారు.



మేం సిద్ధం మా బూత్ సిద్ధం పోస్టర్లను ఆవిష్కరిస్తున్న పాడేరు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త మత్స్యరాస విశ్వేశ్వరరాజు తదితరులు

దేశానికి ఆదర్శంగా సీఎం జగనన్న పాలన నిలిచిందన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు మోరి రవి, వైస్ ఎంపీపీ వెంగళరావు, జేసీఎస్ మండల కన్వీనర్ గుణబాబు, నాయకులు సుధాకర్, గంగన్నపడాల్, కృష్ణ, ఎంపీటీసీ జయలక్ష్మి పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



కారంగూడెంలో రహదారి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి



వైఎస్సార్‌సీపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు

చింతూరు: అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పాలన సాగిస్తోందని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. మండలంలోని చూటూరులో రూ.1.95కోట్లతో చూటూరు నుంచి వేగితోట వరకు మూడు కిలోమీటర్లు, కారంగూడెంలో రూ.90 లక్షలతో లక్ష్మీపురం నుంచి కారంగూడెం వరకు రెండు కిలోమీటర్ల మేరకు బీటీ రహదారులకు బుధవారం ఎమ్మెల్యే ధనలక్ష్మి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏజెన్సీలో రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందని, మారుమూల గ్రామాలకు కూడా రోడ్ల పనులు జరుగుతున్నాయన్నారు. పారదర్శకంగా అన్ని వర్గాలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తోందన్నారు. ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న వైఎస్సార్‌సీపీకి రానున్న ఎన్నికల్లో ఓటు వేసి, జగనన్న మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. ఎస్టీ కమీషన్ సభ్యుడు చిచ్చడి మురళి, ఎంపీపీ సవలం అమల, వైస్ ఎంపీపీలు మేడేపల్లి సుధాకర్, యడమ అర్జున్, కో–ఆప్షన్ సభ్యుడు ఎండీ అక్బర్‌అలీ, సర్పంచ్‌లు బీరబోయిన రత్నకుమారి, కారం కన్నారావు, జేసీఎస్ మండల కన్వీనర్ కోట్ల కృష్ణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ యగుమంటి రామలింగారెడ్డి, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ మురళి, నాయకులు దారయ్య, సాయిబాబు, ప్రవీణ్, ఖాదర్‌షరీఫ్ పాల్గొన్నారు.

వీఆర్ పురం: మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ నుంచి రేఖపల్లి ఎంపీడీవో కార్యాలయం వరకు, రేఖపల్లి నుంచి సుద్దగూడెం చేపట్టనున్న రోడ్డు పనులతో పాటు అన్నవరం వాగుపై నిర్మించనున్న వంతెన పనులకు ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్‌బాబులు బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం రేఖపల్లిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయాన్ని ప్రారంభించారు. నాయకులు కన్నారావు, రాజేష్, నాగేశ్వరరావు, సాయి, రాము, రామకృష్ణ, చినరాజారావు, శ్రీను, ముత్యాలరావు, మరిడీ, సీతారాం, ముత్యాలరావు, రాజబాబు, రంగారావు,పెంటయ్య, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

పెదబయలు: మండలంలో ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఎంపీపీ బొండా వరహాలమ్మ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. శాఖల వారిగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా మంచినీటి పథకాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. పాఠశాలల్లో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అటవీ ఉత్పత్తుల విక్రయాలపై రైతులకు ఇబ్బందులు లేకుండా అనుమతులు ఇవ్వాలని కోరారు. మండల పరిషత్ నిధులు, ఖర్చులు పలు పనులకు సభ్యులు తీర్మాణం చేశారు. ఎంపీడీవో విగ్గిన్స్, వైస్ ఎంపీపీలు సోనే, రాజుబాబు. తహసీల్దార్ రాజమోహన్‌రావు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వరహాలమ్మ

రైతులకు అండగా ప్రభుత్వం

గూడెంకొత్తవీధి: రైతులకు అండగా ప్రభుత్వం నిలుస్తోందని ఎంపీపీ బోయిన కుమారి అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం పంట నష్ట పరిహారానికి సంబంధించి నిధులు విడుదల కార్యక్రమాన్ని ఆమె బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకించారు. సర్పంచ్ సుభద్ర, పీఏసీఎస్ అధ్యక్షుడు అరుణ్ తదితరులున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

అరకులోయ రూరల్: మండలంలోని బస్కి పంచాయతీ మొర్రిగుడ, పూసేలు, గాయిబంద గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్, ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ అధికారి ప్రతినిధి శెట్టి అప్పాలు, నేతలు బుధవారం పర్యటించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులపై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా అందరూ పనిచేయాలని పిలుపునిచ్చారు.



గ్రామస్తులతో వైఎస్సార్‌సీపీ నాయకులు

ఎంపీటీసీ సభ్యులు సత్రుగున్, రాంచందర్, వైస్ సర్పంచ్ రాంచందర్, నాయకులు పాల్గొన్నారు.

శివరాత్రి వేడుకలకు సర్వం సిద్ధం

హుకుంపేట: మత్స్యగుండం జాతర ఉత్సవాలకు ఏర్పాట్లును పూర్తి చేసినట్టు ఎంపీడీవో వెంకటరావు, తహసీల్దార్ రవికుమార్ చెప్పారు. మత్స్యగుండం ఆలయాన్ని వారు బుధవారం సందర్శించారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామన్నారు.

రాజవొమ్మంగి: మండలంలోని పలు పురాతన శైవక్షేత్రాలు మహా శివరాత్రి మహోత్సవాలకు ముస్తాబు అయ్యాయి. శివాలయాలను శివరాత్రి ఉత్సవాలకు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. చలువ పందిర్లు వేశారు. ఆలయ ప్రాంగణాల్లో స్నానాల గదులు, జల్లు స్నానాల వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశారు. ఏర్పాట్లను అధికారులు పర్యవేక్షించారు.

దాతల సహకారంతో సైకిల్ స్టాండ్



షెడ్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న రామారావు

ఎటపాక: గౌరిదేవిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైకిల్ స్టాండ్ నిర్మాణానికి దాతలు ముందుకొచ్చారు. పాఠశాల పూర్వ విద్యార్థి నల్లా వెంకన్న జ్ఞాపకార్థం ఆయన కుమారుడు హర్ష రూ.1లక్ష విలువ చేసే రేకులు, స్టీల్ ఇతర సామగ్రిని సమకూర్చారు. సైకిల్ స్టాండ్ నిర్మాణ పనులకు బుధవారం భూమి పూజ చేశారు. వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షుడు ఆకుల వెంకటరామారావు , వెంకటేశ్వరరావు, సాయి, శ్రీనివాసరావు, సూరిబాబు, విజయ్‌బాబు, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి



సంఘటన ప్రదేశంలో జీభత్స దృశ్యం

వీఆర్‌పురం: చింతరేగుపల్లి వద్ద బుధవారం జరిగిన రహదారి ప్రమాదంలో చినమట్టపల్లికి చెందిన మోసం లక్ష్మయ్య (60) మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మోసం లక్ష్మయ్య చింతరేగుపల్లి నుంచి తన స్వగ్రామం చినమట్టపల్లికి మోటార్ సైకిల్‌పై వెళుతున్నాడు. వెనుక వస్తున్న వ్యానుకు దారి ఇచ్చే క్రమంలో రోడ్డు అంచు దిగుతుండగా అతడి వాహనం అదుపుతప్పింది. దీంతో అతడు వ్యాన్ వెనుక వైపు చక్రాల కింద పడిపోయాడు. తల ఛిద్రమై అక్కడికక్కడే మృతి చెందాడు.

వేర్వేరు ప్రమాదాల్లో ఐదుగురికి గాయాలు



ప్రమాదంలో దెబ్బతిన్న ఆటో



ప్రమాదంలో దెబ్బతిన్న బైక్‌లు

మారేడుమిల్లి: మండలంలోని కుండాడ, జీఎం వలస గ్రామాలకు వెళ్లే రహదారిలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో బోల్తాపడి నలుగురికి గాయాలయ్యాయి. కుండాడ గ్రామం నుంచి ఆటోలో ఏడుగురు ప్రయాణికులు మారేడుమిల్లి వస్తుండగా మార్గంలోని జంక్షన్ వద్ద ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కుండాడ గ్రామానికి చెందిన బి.శ్యామ్యూల్, కె.కృష్ణ మోహన్ మల్లిసాలకు చెందిన ఎం. రామన్నదొర, ఎం.ఎర్రన్నదొర అనే నలుగురికి గాయాలయ్యాయి. వారిని స్థానిక పీహెచ్‌సీకి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి తరలించారు.

రాజవొమ్మంగి: మండలంలోని జడ్డంగి పోలీస్‌స్టేషన్ సమీపంలో బుధవారం రెండు మోటారు సైకిళ్లు ఎదురెదురుగా ఢీ కొట్టుకోవడంతో దోనెలపాలెంకు చెందిన ప్రసాద్, రాంబాబులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రసాద్ పరిస్థితి విషమంగా ఉంది. స్థానికులు వీరిని జడ్డంగిలోని పీహెచ్‌సీకి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం కాకినాడ జీజీహెచ్‌కు వైద్యులు రిఫర్ చేశారు. ప్రమాదంలో రెండు బైక్‌లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గూడెంకొత్తవీధి: ఆర్వీనగర్‌లోని ఒక బొలేరో వాహనం అదుపు తప్పి ఒక దుకాణంలోకి దూసుకుపోయిన సంఘటన బుధవారం జరిగింది. ఆసమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెద్దప్రమాదం తప్పింది.

యువతి అదృశ్యం

అనంతగిరి: గుమ్మ పంచాయతీ వంజలవలస గ్రామానికి చెందిన బిడ్డ పద్మ(18) అనే యువతి అదృశ్యమైంది. ఐదు రోజుల కిందట ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆమె తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు గౌరమ్మ,దేముడు బంధువుల ఇళ్ల వద్ద గాలించారు. ఆచూకీ తెలియకపోవడంతో తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రాము తెలిపారు.